విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట మంగళవారం 7 జనవరి 2025 పేజీలు : 6 వెల : 2.00


## తెలంగాణకు రీజినల్ రింగ్ రైలు అవసరం

# ప్రధానికి రేవంత్ రిక్వెస్ట్




**మన వార్త** చర్లపల్లి టెర్మినల్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. చర్లపల్లి రైల్వే టెర్మినల్ పూర్తి చేసినందుకు ప్రధానికి తెలంగాణ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు రేవంత్.చర్లపల్లి టెర్మినల్ ప్రారంభోత్సవానికి రేవంత్ రెడ్డి వర్చువల్ గా హాజరయ్యారు..ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. తెలంగాణలో డ్రైపోర్ట్ ఏర్పాటు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. బందర్ పోర్ట్ కు రైల్వే లైన్ కు అనుమతి ఇవ్వాలన్నారు.తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్ గా ఉందన్నారు రేవంత్ రెడ్డి. ఎలక్ట్రిక్ వేహికిల్ తయారీకి అనుమతి ఇవ్వాలన్నారు . రీజనల్ రింగ్ రోడ్డు 374కిలోమీటర్ల నిర్మాణం జరుగుతోందని.. రీజనల్ రైల్ అవసరమన్నారు. రైల్ రింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరారు. ట్రిపుల్ ఆర్ నిర్మాణానికి కేంద్రం సహకరించాలన్నారు. వికారాబాద్ నుంచి కొడంగల్ మీదుగా కర్ణాటకకు రైల్వే లైన్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలన్నార సీఎం రేవంత్.ప్రధాని కోరుకుంటున్న 5 ట్రిలియన్ ఎకానమీ సకారం కావాలంటే అన్ని రాష్ట్రాల అభివృద్ధి జరగాలన్నారు. తెలంగాణ రాష్ట్రం కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని కోరుకుంటుందన్నారు. ట్రిలియన్ ఎకానమి కంట్రి బ్యూట్ చేసేందుకు తమకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు ఇవ్వాలన్నారు రేవంత్ రెడ్డి.

## బెంగళూరులో తొలి హెచ్.ఎం.పి.వి కేసు

## గైడ్ లైన్స్ జారీ చేసిన కర్ణాటక ప్రభుత్వం




**మన వార్త** బెంగళూరులో తొలి హెచ్.ఎం.పి.వి కేసు నమోదవ్వటం దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది... బెంగళూరు సిటీలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి నుంచి వచ్చిన రిపోర్టులు పరిశీలించగా ఈ వైరస్ విషయం వెలుగులోకి వచ్చినట్లు వెల్లడించారు అధికారులు. ఎనిమిది నెలల చిన్న పాపకు ఈ వైరస్ ఎటాక్ అయ్యిందని వెల్లడించారు అధికారులు. ప్రస్తుతం ప్రత్యేక వార్డులో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. బెంగళూరులోని నార్త్ ఏరియాలోని ఓ ప్రముఖ బాప్టిస్ట్ ఆస్పత్రికి.. హెచ్.ఎం.పి.వి వైరస్ లక్షణాలతో ఉన్న 8 నెలల చిన్నారి వచ్చినట్లు తెలిపారు అధికారులు. ఎనిమిది నెలల చిన్నారి.. శ్వాస తీసుకోవటంలో ఇబ్బంది పడుతుందని తెలిపారు. హెచ్.ఎం.పి.వి వైరస్ ముఖ్యంగా 11 ఏళ్లలోపు చిన్నారులకు త్వరగా వ్యాపిస్తుందని స్పష్టం చేశారు డాక్టర్లు.బెంగళూరులో తొలి హెచ్.ఎం.పి.వి వైరస్ కేసు నిర్ధారణ అయిన క్రమంలో గైడ్ లైన్స్ జారీ చేసింది కర్ణాటక ప్రభుత్వం.కర్ణాటక ప్రభుత్వం జార్ చేసిన గైడ్ లైన్స్: శీతాకాలంలో హెచ్.ఎం.పి.వి జలుబు మరియు ఫ్లూ వంటి లక్షణాలకు దారితీస్తుందని, ఇది రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఎక్కువ హాని కలిగిస్తుందని తెలిపారు వైద్యాధికారులు. ఈ క్రమంలో హెచ్.ఎం.పి.వి వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు చర్యలకు సిద్ధమైంది కర్ణాటక ప్రభుత్వం. ఇన్‌ఫ్లుఎంజా-లైక్ ఇల్‌నెస్‌లు, సివియర్ అక్యూట్ రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్‌లు తో సహా జలుబుకు సంబంధించిన ఏవైనా వ్యాధుల వ్యాప్తిని నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపింది ప్రభుత్వం అని తెలిపింది.


## హన్మకొండలో 50 ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు

# జెండా ఊపి ప్రారంభించిన పొన్నం




**మన వార్త** హనుమకొండ హయగ్రీవ గ్రౌండ్ లో ఆర్టీసీ 50 ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. వరంగల్ కి 112ఎలక్ట్రిక్ బస్సుల కేటాయించారు. ఇక మొదటి దశగా ఈ రోజు 50 ఎలక్ట్రిక్ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ.సంక్రాంతి లోపు మరో 25 బస్సులు రోడ్డెక్కనున్నాయి.. అనంతరం మిగిలిన బస్సులు రోడ్డు ఎక్కుతాయి. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ%ఔ% జిల్లాకు మొత్తం 112 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించగ ఈరోజు 50 ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించుకుంటున్నామని తెలిపారు.అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని%ఔ% ఇప్పటి వరకు 125 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు.. మహిళలు 4350 కోట్ల రూపాయల విలువైన ప్రయాణం ఉచితంగా చేశారన్నారు. అక్యుపేన్సి గతంలో కంటే రెట్టింపు అయింది.. ఆర్టీసీ ఉద్యోగుల వల్లే సాధ్యం అవుతుంది వారు నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. తెలంగాణ కోసం కొట్లడిన ఆర్టీసీ ఉద్యోగులు బస్ కా పెయ్య నై చెలిగ అనే ఉద్యమాన్ని చేపట్టారన్నారు. వారికి 2013 బాండ్స్ ఇచ్చాం.. 21 శాతం పీఆర్సీ ఇచ్చామని%ఔ% ఆర్టీసీ లో కారుణ్య నియామకాలు చేపట్టామని గుర్తు చేశారు.3 వేల ఉద్యోగాలకు నియామకాలు చేపడుతున్నామన్నారు. వెయ్యి బస్సులు ఎలక్ట్రిక్ రాష్ట్రంలో ప్రారంభించుకున్నామని గుర్తు చేశారు. ఇప్పటికే హైదరాబాద్ , కరీంనగర్ , నిజామాబాద్ లో ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించుకున్నామన్నారు. ఈరోజు వరంగల్ లో మొదటి దశగా 50 బస్సులు ప్రారంభం చేసుకుంటున్నామని.. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేస్తున్నామని భరోసా కల్పించారు. ఆర్టీసీ స్వతహాగా మరో 1000 బస్సులు కొనుగోలు చేస్తుందన్నారు.

## గుజరాత్‌లో బోరుబావిలో పడిన 18 ఏళ్ల యువతి..





**మన వార్త** రాజస్థాన్‌లో ఇటీవల బోరుబావిలో పడి మూడేళ్ల బాలిక చేతన మరణించడం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. బాలిక సురక్షితంగా తిరిగి రావాలని అంతా కోరుకున్నారు. 10 రోజుల రెస్క్యూ తర్వాత బాలిక చనిపోయింది. ఇదిలా ఉంటే, ఈ ఘటన మరవక ముందే మరో బోరుబావి సంఘటన చోటు చేసుకుంది. గుజరాత్ కచ్ జిల్లాలోని గ్రామంలో సోమవారం ఉదయం 18 ఏళ్ల యువతి 540 అడుగుల లోతున్న బోరుబావిలో పడిపోయింది. యువతి 490 అడుగులలో కూరుకుపోయిందని భుజ్ డిప్యూటీ కలెక్టర్ ఏబీ జాదవ్ తెలిపారు. ఆమెని రక్షించేందుక అన్ని ప్రయత్నాలు జరుగుతున్నట్లు చెప్పారు. ఈ ఘటన కచ్ జిల్లా భుజ్ తాలూకాలోని కండెరాయ్ గ్రామంలో జరిగింది. ఉదయం 6:30 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. 18 ఏళ్ల యువతి బోరుబావిలో పడటం ముందుగా అధికారులకు షాక్‌కి గురిచేసింది. కెమెరాలు ఉపయోగించిన తర్వాత బోర్‌వెల్‌లో యువతి ఉన్నట్లు నిర్ధారించారు. అమ్మాయి అపస్మారస్థితిలో ఉందని, స్థానిక రెస్క్యూ టీమ్ ఆమెకు ఆక్సిజన్ సరఫరా చేస్తోందని, ఆమెని బయటకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్, బీఎస్ఎఫ్ బలగాలు కూడా సహాయ చర్యల్ని ప్రారంభించాయి.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## మేడ్చల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం



**మన వార్త** మేడ్చల్‌లో ఘోర రోడ్డు ప్రమా దం జరిగింది. స్నేహితుడి కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్తుండగా మృత్యురూపంలో దూసుకొచ్చిన లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దంపతులు, కూతురు మృతి చెందగా, కుమారుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషాద ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఆంధ్రప్రదేశ్, కాకినాడ జిల్లాకు చెందిన సాగి బుల్లబ్బాయి(37), సాగి లావణ్య(32) దంపతులకు సాగి హర్షిత(8), సాగి సిద్ధేశ్వర్(6) సంతానం.ఉపాధి నిమిత్తం ఈ దంపతులు హైదరాబాద్‌కు వచ్చి ఉప్పల్‌లో నివాసం ఉంటున్నారు. బుల్లబ్బాయి వాహనంపై ఇడ్లీ అమ్ముతూ జీవనం సాగిస్తున్నా డు. కాగా.. మేడ్చల్ మండలం, ఎల్లంపేట గ్రామంలో నివాసం ఉంటున్న స్నేహితుడి భార్య చేయి విరగగా పరామర్శించేందుకు ఆదివారం తన టీవీఎస్‌ఎక్స్‌ఎల్‌పై భార్యా పిల్లలతో కలిసి బుల్లబ్బాయి బయల్దేరాడు. మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పారిశ్రామికవాడ వద్దకు రాగానే.. వెనక నుంచి అతివేగంగా వచ్చిన లారీ వీరిని ఢీకొట్టింది.ఈ ఘటనలో వారు కిందపడగా..పైనుంచి లారీ చక్రాలు వెళ్లాయి. దీంతో బుల్లబ్బాయి, లావణ్య, కూతురు హర్షిత అక్కడికక్కడే మృతి చెందారు. కొడుకు సిద్ధేశ్వర్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. గాయపడిన సిద్ధేశ్వర్‌ను స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు.

## వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంబరాలు




**వేములవాడ, జనవరి 06 (మన వార్త ప్రతినిధి నందు రావు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీ నుంచి అమలు చేయబోతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతుగా వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలసి టపాసులు పేలుస్తూ, మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ రైతు సంక్షేమాన్ని కోరుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు గుర్తు చేశారు. ఏడాదికి రైతుకు 12 వేల రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందని, ఇల్లు లేని ప్రతి ఒకరికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని, ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం. పేదల ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని కోరుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు మార్కెట్ కమిటీ, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కనికరపు రాకేష్ డైరెక్టర్లు సాబీర్, వస్తాది కృష్ణ, ఖమ్మం గణేష్, నాయకులు చిలుక రమేష్, పుల్కం రాజు, పులి రాంబాబు, తోట రాజు, కొక్కుల బాలు, ముప్పిడి శ్రీధర్, నాగుల విష్ణు, కొలకాని రాజు, పల్లెపు రాజేందర్, దండుగుల తిరుపతి, దుర్శతి అరుణ్ తేజ చారి, అక్కనపల్లి నరేష్, తిరుపతి, లింగంపల్లి కిరణ్, షాహిద్, ఇన్నారం సాగర్, తంగేళ్ల గణేష్, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన కలెక్టర్



**వేములవాడ, జనవరి 06 (మన వార్త ప్రతినిధి నందు రావు):** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీ.జీ.ఓ.) 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. (టీజీఓ) ల ఆద్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను రూపొందించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, టీజీఓ యూనియన్ కార్యవర్గ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీజీఓ అధ్యక్షులు సమర సేన్ దేవానంద్, కార్యదర్శి ఎస్ డీ జబీ ఉల్లా, జిల్లా అధికారుల సంఘం ( డోర్స్) అధ్యక్షులు రవీందర్ రెడ్డి,కార్యదర్శి శేషాద్రి,సహ అధ్యక్షులు జోగం రాజు, కోశాధికారి అహ్మద్ రసూల్, ఉప అధ్యక్షులు అంజి రెడ్డి, అబ్దుల్ వాజీద్, జాయింట్ సెక్రటరీలు శ్రీకాంత్, చంద్రకళ, అనిల్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాగర్, ప్రచార కార్యదర్శి వి. శ్రీధర్, క్రీడల కార్యదర్శి లక్ష్మణ్ , కార్యవర్గ సభ్యులు కవిత, వినయ్ ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 126 దరఖాస్తుల రాక, స్వీకరించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**వేములవాడ, జనవరి 06 (మన వార్త ప్రతినిధి నందు రావు):** జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆయా దరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు.ఆయా శాఖలకు వచ్చిన అర్జీలు.. రెవెన్యూ శాఖకు 58, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ కు 11, ఎస్ డీ సీ కి 8, ఉపాధి కల్పన శాఖకు 7, ఎంపీడీవో తంగళ్లపల్లికి 6, ఎంపీడీవో బోయినపల్లి, డీఆర్డీఓ, సెస్ కు నాలుగు చొప్పున, విద్యాశాఖకు 3, జిల్లా పంచాయతీ అధికారి, డీఎస్ సీడీఓ, జిల్లా వ్యవసాయ అధికారి, ఎంపీడీవో ముస్తాబాద్ కు రెండు చొప్పున, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పీ ఆఫీస్, మైన్స్, నీటి పారుదల శాఖ, ఎంపీడీవో కోనరావుపేట, రుద్రంగి, ఎల్లారెడ్డిపేట, ఎల్ డీఎం, జడ్పీ సీఈవో, డీసీఎస్ఓ, జిల్లా వైద్యాధికారి, డీపీఆర్ఈ, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ ఒకటి చొప్పున వచ్చాయి. ఇక్కడ ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టి. జి. ఓ. అసోసియేషన్ కార్యవర్గ సభ్యుల విస్తరణ..



**-పబ్లిసిటీ సెక్రటరీ గా జిల్లా పౌర సంబంధాల అధికారి వంగరి శ్రీధర్...**
**-అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ చేతుల మీదుగా ప్రొసీడింగ్స్ అందజేత...**

**వేములవాడ, జనవరి 06 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యుల నియామకం జరిగింది. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాజ్యాంగం లోని నిబంధనల ప్రకారం డిసెంబర్ 11, 2024 నాడు సిరిసిల్ల జిల్లా లో నిర్వహించిన సమావేశంలో 2024-25 నుంచి 2026-27 వరకు 3 సంవత్సరాలకు గాను ఏకగ్రీవంగా ఆఫీస్ బెరియర్స్ ఎంపిక చేయడం జరిగింది. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా శివ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జి.హెచ్.ఎం. ఎల్ మోతిలాల్, జాయిన్ట్ సెక్రెటరీగా ఈఈ రోడ్లు భవనాల శాఖ కార్యాలయంలో డిఎంఓ గా పనిచేస్తున్న జి.అనిల్ కుమార్, పబ్లిసిటీ సెక్రటరీ గా జిల్లా పౌర సంబంధాల అధికారి వంగరి శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా వేములవాడ మిషన్ భగీరథ గ్రిడ్ చెందిన ఏఈఈ కంది వినయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సిరిసిల్ల జిల్లాకు సంబంధించిన ఆఫీస్ బేరర్స్ నియామక పత్రాలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ చేతుల మీదుగా సంబంధిత అధికారులకు అందించడం జరిగింది.అధ్యక్షులు సమర సేన, సెక్రెటరీ జబీ,సహ అధ్యక్షులు జోగం రాజు, కోశాధికారి అహ్మద్ రసూల్, ఉప అధ్యక్షులు అంజి రెడ్డి, అబ్దుల్ వాజీద్, జాయింట్ సెక్రటరీలు శ్రీకాంత్, చంద్రకళ, అనిల్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాగర్, ప్రచార కార్యదర్శి వంగరీ శ్రీధర్, క్రీడల కార్యదర్శి లక్ష్మణ్ , కార్యవర్గ సభ్యులు కవిత, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## వికాస్ నీతి అనే యాప్ ను ఆవిష్కరించిన మర్రి రాజశేఖర్ రెడ్డి..



**మల్కాజ్గిరి జిల్లా జనవరి 6 మనవార్త జిల్లా ప్రతినిధి అంతోని :** మల్కాజ్గిరి ఎమ్మెల్యే ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మీడియాతో సమావేశం నిర్వహించడం జరిగింది.ప్రజా సమస్యలు ప్రణాళిక బద్ధంగా సకాలంలో పరిష్కరించేందుకు వికాస్ నీతి అనే యాప్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.మల్కాజిగిరి నియోజకవర్గంలో అంటేనే సమస్యల వలయంగా ఉన్న సమయంలో తాను ఎమ్మెల్యే గా ఎన్నికయ్యానని అన్నారు. ఒక్కొక్కటిగా ప్రతి సమస్యను ఉన్నతాదికారులు, సంబంధిత మంత్రులు మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని శాసనసభలో గిగ్ అండ్ ప్లాట్ ఫామ్ వర్కర్స్ సమస్య తాను ప్రస్తావించగా పరిష్కారం అయ్యిందని,నార్త్ హైదరాబాద్ ప్రజలకు కు మెట్రో రైల్ ఆవశ్యకతను ప్రస్తావిస్తే ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి డి.పి.ఆర్. లు సిద్ధం చేయాలని అధికారులనుఆదేశించారని పేద బ్రాహ్మణ విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్షిప్ పంపిణీ లో అధికారులు అలస్యం ప్రదర్శిస్తున్నారని ప్రస్తావించిన వెంటనే బ్రాహ్మణ పరిషత్ కు వైస్ చైర్ పర్సన్ గా శైలజ రామయ్యర్ ను నియమించారు.రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని అసెంబ్లీ సాక్షిగా గళం వినిస్తే సంబంధిత మంత్రి సానుకూలంగా స్పందించారని,త్వరలోనే సమస్యకుపరిష్కారం లభిస్తుందని, వక్ఫ్ బోర్డు తీసుకున్న నిర్ణయంతో పేద ప్రజలు కష్టపడి కొనుకున్న ఆస్తుల పై హక్కును కోల్పోతారని ప్రస్తావించగాసానుకూలంగా స్పందించిన ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తామని వెల్లడించింది,ప్రభుత్వ భూములు కబ్జా నుండి కాపాడేందుకు విశేషాంగ కృషి చేస్తున్నానని, మల్కాజిగిరి నియోజకవర్గం లో ఫైర్ స్టేషన్ అల్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం త్వరలోనే ఏర్పాటు చేస్తున్నందుకు గర్వంగా ఉన్నదని అన్నారు, ఇటీవల 8 కోట్ల రూపాయలను విద్యుత్ సంబంధిత సమస్యలు అనగా అదనపు సబ్ స్టేషన్,కొత్తగా 100 ట్రాన్స్ఫర్మర్లు, 22 కిలోమీటర్ ల మేరకు త్రీ ఫేస్ వైరింగ్ మార్పిడి, గౌతమ్ నగర్ మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ప్రజల దాహార్తి తీర్చేందుకు మహీంద్రా హిల్స్ లో భారీ 5ఎంఎల్ రిజర్వాయర్ నిర్మానికి విశేష కృషి చేసి సాధించుకున్నాం.తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పై లోతుగా అధ్యయనం చేస్తూ పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని. మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని ఏడు కాలనీల సమస్య పై పోరాటం చేస్తున్నానని, తుర్కపల్లి గ్రామాన్ని వరద ముంపు నుండి కాపాడేందుకు ఆర్మీ మరియు బల్దియా అధికారులతో సమీక్ష నిర్వహించామని త్వరలో పరిష్కారం లభిస్తుందని,ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ళల్లో రేషన్ కార్డుల పంపిణి లో కూడా నిజమైన లబ్ధిదారులను గుర్తించి న్యాయం చేస్తామని అన్నారు.

## కార్పొరేషన్వద్దు పల్లప్రాంతాలే ముద్దు అనే నినాదంతో భారీ నిరసన ర్యాలీ




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 6( మన వార్త ప్రతినిధి)**

కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుకు ఆదిలోనే నిరసనలు మొదలయ్యాయి. సుజాతనగర్ మండలంలోని 7 గ్రామపంచాయతీలను కార్పొరేషన్ లో విలీనం చేసే ప్రక్రియను వ్యతిరేకిస్తూ సుజాతనగర్ మండల కేంద్రంలో 7 గ్రామ పంచాయతీల ప్రజలు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ యొక్క నిరసన ర్యాలీలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించినటువంటి సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య గారు మాట్లాడుతూ సుజాతనగర్ మండలం ఇంకా గ్రామీణ ప్రాంత వ్యవస్థ గానే ఉందని 6000 మంది వ్యవసాయ కూలీలు ఈ 7 గ్రామపంచాయతీలలో ఉన్నారని రెక్కడితే గానీ డొక్క నిండని వ్యవసాయ కూలీలకు కార్పొరేషన్ వలన వామపక్షాల పోరాటాల ఫలితంగా వచ్చినటువంటి గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దవుతుందని, దీనివలన 5000 మంది వ్యవసాయ కూలీలు బతుకు భారం అవుతుందని, ఇంటి పన్నులు, పంపు బిల్లులు, పెరుగుతాయని చెత్త పన్ను విధిస్తారని,రైతుల సబ్సిడీలు రద్దు అవుతాయని, వంద రోజుల కూలీల సంఖ్య ఆధారంగా సిమెంట్ రోడ్లు వస్తున్నాయని ఆ యొక్క సిమెంట్ రోడ్లు ఇక రావని, ఒకనాడు నియోజకవర్గ కేంద్రంగా ఉన్న సుజాతనగర్ అస్తిత్వం కోల్పోతుందని సుజాతనగర్ మండలంలో గుండెకాయ నటువంటి 7 గ్రామపంచాయతీలు కార్పొరేషన్ లో కలపడం వలన ఉనికి పోతుందని దీని ద్వారా పేద ప్రజలకు నష్టం జరుగుతుందని, చిరు వ్యాపారులు, ఇతర వ్యాపారస్తుల వ్యాపారాలు దెబ్బతింటాయని, రైతాంగానికి నష్టమని, ఎలాంటి శాస్త్రీయత లేకుండా సుజాతనగర్ మండలంలోని 7 గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించకుండా ప్రజాభిప్రాయ సేకరణ జరపకుండా ఏకపక్షంగా రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ లో ఏడు గ్రామ పంచాయతీలను కలపడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ రద్దు అయ్యే వరకు సుజాతనగర్ మండలంలోని 7గ్రామపంచాయతీ ప్రజలతో పోరాటం కొనసాగిస్తామని అందులో భాగంగానే ఈనెల 20న కలెక్టరేట్ వద్ద 2వేల మందితో ధర్నా కార్యక్రమం చేపడతామని, ప్రభుత్వం దిగి రాకపోతే ప్రజల సహకారంతో హైకోర్టుకు, సుప్రీంకోర్టుకు వెళ్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నిరసన ర్యాలీ అనంతరం ఎం.ఆర్.ఓశిరీష , ఎంపీడీవో భారతి కార్పొరేషన్ వద్దు- పల్లె ప్రాంతాలు ముద్దు అనే మెమోరండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మా , సిపిఎం సుజాతనగర్ మండల కార్యదర్శి వీర్ల రమేష్, బచ్చలకూర శ్రీనివాస్, కొండె కృష్ణ, నల్లగొపు పుల్లయ్య, మద్దెల శ్రీలక్ష్మి, సోలం నాగరత్నమ్మ, భూక్య శంకర్, బానోత్ ఈరు, బాలు వెంకటేశ్వర్లు, గండమాల భాస్కర్, గుగులోతు జగన్, కోలాహలం శ్రీధర్ రాజు, కొంపెల్లి ఐలయ్య , బానోత్ శారద, బత్తుల కళావతి, ఆకునూరి పద్మ, కొప్పుల సత్యవతి, ఆది ఉమారాణి, మద్దెల ప్రసాద్, పాండవుల సత్యనారాయణ, భూక్య హథిరాం, బానోత్ జ్యోతిరమ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవా చేసేందుకే అలయన్స్ క్లబ్...




**ఇల్లంతకుంట జనవరి: 06 ( మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఆదివారం నూతనగా నూతనంగా ఎన్నోకోబడిన అలయన్స్ క్లబ్ సభ్యులకు ట్రేనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలయన్స్ క్లబ్ ను ఇల్లంతకుంట మండలంలో ఏర్పాటు చేసినందుకు శుభాకాంక్షలు తెలియజేసారు.అనంతరం నూతనంగా ఏర్పడిన అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు అల్లాడి ఆనంద్ శర్మ, ప్రధాన కార్యదర్శి కూనబోయిన బాలరాజు,కోశాధికారి మొగిల్ల బాబు,పీ.ఆర్.ఓ బండారి నర్సయ్య,కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం అలయన్స్ క్లబ్ లో వుండే విధి విధానాలపై ట్రేనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు.అలాగే సమాజసేవ చేసేందుకు 137-ఏ అలయన్స్ క్లబ్ ఏర్పడిందని, క్లబ్ ను ముందుకు నడిపించేందుకు ప్రతి ఒక్కరి సహాయ సహకారలు ఉండాలని సూచించారు.అలాగే రాబోయే సంక్రాంతి పండగను పురస్కరించుకొని అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆడవారికి ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతుల ప్రధానం చేయాలనీ,అత్యవసర సమయాలలో ప్రజలను ఆదుకునేందుకు రక్తదానం,అవయవధానం వంటి ఇతరాత్ర కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ వెంకటేశ్వర్లు,మహేష్,శ్యామ్,నాగరాజు,మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య,మాజీ సర్పంచులు కూనబోయిన భాగ్యలక్ష్మి-బాలరాజు,మామిడి సంజీవ్,మాజీ ఎంపిటిసిలు కోహెడ భాస్కర్,కీసరి కనుకయ్య,అలయన్స్ క్లబ్ జాయింట్ పీ.ఆర్.ఓ పర్స ఐలయ్య,అలయన్స్ క్లబ్ మీడియా ఇంచార్జ్ దయ్యాల సురేష్,కమిటీ సభ్యులు నార్ల లక్ష్మణ్,తిరుపతి,సత్యనారాయణ,మామిడి రాజెల్లం,సార మల్లేశం,దినేష్,బండారి మాధవి,గడ్డం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీ నియామకం



**ఇల్లంతకుంట జనవరి: 06 ( మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కమిటీ జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు,జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు సూచన మేరకు ఇల్లంతకుంట మండల అధ్యక్షులు గుంటి మహేష్ ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ప్రధాన కార్యదర్శి బత్తిని స్వామి,ఉపాధ్యక్షులు బోయిని రంజిత్,సెక్రటరీ పున్ని సంపత్,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఎగుర్ల శ్రీనివాస్,వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాలను అందజేయడం జరిగింది.గ్రామాలలో బీసీ హక్కులకోసం బీసీ లను ఏకథటిపైన తీసుక వచ్చి బీసీ లను చైతన్యం చేయాలనీ తగు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎడ్ల నరేందర్,సిలువేణి మల్లేశం,బీసీ నాయకులు తిప్పరపు శ్రవణ్,తిప్పరపు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి



**-పీఎస్ఆర్ గార్డెన్స్ లో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్...**

**ములుగు జనవరి 6 మనవార్త**

జిల్లా గ్రామీణాభివృద్ధి – ఈజీ ఎం ఎం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా నేపథ్యంలో జనవరి 7 సోమవారం పీఎస్ఆర్ గార్డెన్స్ చల్వాయిలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పర్శిలించి,అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన 50 ప్రత్యేకమైన డైరెక్ట్ ప్లేస్మెంట్ ఇచ్చే కంపెనీలకు, ప్రత్యేకమైన స్టాల్స్ ను ఏర్పాటు చేసి, మరియు 30 శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించే స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలుపుతూ జాబ్ మేళాకు వచ్చే యువతకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తూ, వచ్చిన యువతకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు.నేడు నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు హాజరై వివిధ కంపెనీ లలో ఉద్యోగం పొందే విధంగా, మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఏ సంపత్ రావు, డిపిఎం ఏ సతీష్ , ఏ పీఎం డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ




**గజ్వేల్ జనవరి 06(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దావాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహార పంపిణీ సోమవారం 190 రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షుడు మల్లేశం గౌడ్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో దాదాపు నాలుగు సంవత్సరాలుగా ప్రతిరోజు ఉదయం అల్పాహారం అందజేయడం జరుగుతుందని ఈరోజు నుండి వచ్చే 15 రోజులు వరకు నేతి శ్రీనివాస్ సౌజన్యంతో అల్పాహారం అందజేయడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో లయన్ పరమేశ్వర చారి, లయన్ నేతి శ్రీనివాస్, లయన్ ఉదయ్ భాస్కర్, లయన్ దొంతుల సత్యనారాయణ, రాము తదితరులు పాల్గొన్నారు.

# 4 జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు



**గజ్వేల్ జనవరి 06 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ప్రజ్ఞాపూర్ చౌరస్తాలో గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులతో ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి పాటల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూలి వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు. నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. ప్రమాదం చిన్నదైనా పెద్దదైనా దాని పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని తెలిపారు. ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా, కృంగదీస్తుందన్నారు. ఇంట్లో ఇంటి యజమాని రోడ్డు ప్రమాదంలో జరగదానిది ఏదైనా జరిగితే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడే అవకాశం ఉంటుందన్నారు.మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రయాణికులు వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. అతివేగము రాంగ్ రూట్లో వాహనాలు నడపవద్దని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక సారధి బృందం సభ్యులు శ్యాంసుందర్, కనకయ్య, హరిప్రసాద్, బిక్షపతి, ప్రకాష్, శైలజ, రోడ్డు ప్రమాదాలపై తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి పాటల రూపంలో వాహనదారులకు ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ ఆటో డ్రైవర్లు ప్రయాణికులు ప్రజలు,గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాయమాటలు మానుకోని ఇచ్చిన మాటపై నిలబడండి రేవంత్

# సర్కార్ కి దశరథ్ నాయక్ సూటి ప్రశ్న



**జనవరి.06 మన వార్త ప్రతినిధి**

**-రేవంత్ సర్కార్ ది రైతు ప్రభుత్వం కాదు రైతుని హింసించే ప్రభుత్వం..**

కర్తాల్ మండల కేంద్రంలో బి ఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో రైతన్నలకు మద్దతుగా బిఆర్ఎస్ నాయకులు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి తెలంగాణలో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ రైతులను మరోసారి మోసం చేసిందని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మండిపడ్డారు.కెసిఆర్ ప్రభుత్వం ఇస్తున్న ఎకరానికి పదివేలు కాకుండా ఎకరానికి 15000 ఇస్తానని రైతులను మోసం చేసి ఈ రోజు కేసీఆర్ ఇస్తున్న 10000 రూపాయలు కూడా ఇవ్వట్లేదని ఫైర్ అయ్యారు.ఆరు గ్యారెంటీల పేరుతో 60 అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చి తెలంగాణలో ఏ ఒక్క వర్గానికి రేవంత్ సర్కార్ న్యాయం చేయట్లేదని మండిపడ్డారు.హామీ ఇచ్చిన విధంగా తెలంగాణ రైతాంగానికి 15000 ఇవ్వాలని కడ్తాల్ ఎంఆర్ఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్, మాజీ సర్పంచ్లు నరసింహ, లోకేష్, ఎంపిటిసిలు చంద్రమౌళి జోగు వీరయ్య, మాజీ వార్డు సభ్యులు చంద్రయ్య,నరసింహ, సేవ్య నాయక్, మండల నాయకులు కంబాలపల్లి అంజి, మాజీ ఎంపిటిసి రంగయ్య, నాయకులు రవి, కసాగల్ల రమేష్, సిద్దిగారి వెంకటేష్ ,క్యామ వెంకటయ్య, శ్రీకాంత్,శ్రీను, శ్రీకాంత్, ప్రేమ్,ఉపసర్పంచ్లు పార్టీ అధ్యక్షులు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ల పేర్లతో పట్టణాల్లో సమావేశాలు



**గజ్వేల్ జనవరి 06(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ సోమవారం గజ్వేల్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా నాయకులు ఉస్మాన్ పఠాన్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి యూనియన్ నాయకుల మెప్పు పొందేందుకు తమకు చెప్పుకోవడానికి ఓ అర్హత పదవి యూనియన్ పెద్దలు అనుగ్రహిస్తే ప్రాప్తిస్తుందని ఊహించిన గ్రామీణ విలేకరులు యూనియన్ సమావేశాలకు అయ్యే ఖర్చులకోసం వసూళ్లకు పాల్పడుతూ అనుకున్నంత సొమ్ము వసులు కాకుంటే సొంతంగా పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ఉమ్మడి రాష్ట్రాల్లో ఎన్నో చిన్నచితక యూనియన్లు ఉద్భవించినా వాటి వల్ల కనీసం చెప్పుకోదగ్గ ప్రయోజనం ఎవరికి కలగలేదు కలగబోదు కూడా అనే విషయం సదరు సంఘాల్లో ఉన్న పెద్ద స్థాయి నుండి గ్రామీణ స్థాయి వరకు అందరికీ తెలిసిన విషయమే,ఈ విషయాలు తమతో దాచుకోలేక బయట చెప్పుకోలేక నిష్పృహలకు గురై ఆవేదన చెందుతున్నారు.కానీ ఉమ్మడి రాష్ట్రాల్లో జర్నలిస్టు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుంది కేవలం టియుడబ్ల్యూజే ఐజేయు సంఘం ఒక్కటే అది రాష్ట్ర స్థాయి నుంచి గ్రామస్థాయి విలేకరుల బాగోగుకు అనునిత్యం శ్రమించి విలేకరుల సమస్యల పోరాటంలో ముందుండేది టీ డబ్ల్యూ సంఘమే. విలేకరుల పిల్లలకు ఉచిత విద్య కోసం జీవోలు, ఇండ్ల స్థలాలు, ఉచిత వైద్య హెల్త్ కార్డులపై అనునిత్యం పోరాడుతున్న సంఘం టి యు డబ్ల్యూజె.విరాహత్ అలీ అధ్యక్షతన విలేకరులలో ఎలాంటి పేద భావాలు లేకుండా విలేఖరులు అక్రమాలకు పాల్పడకుండా ఉండేవారికి అర్హులైన వారికి నీతి నిజాయితీతో తమ బాధ్యతలు కర్తవ్యాలు నెరవేర్చుకునే విలేఖరులకు ప్రభుత్వం నుంచి వచ్చే సహకారాలు అందించేలా చూస్తామని అధ్యక్షులు విరాహత్ అలీ పలుమార్లు అన్నారన్న విషయం మనకు తెలిసిందే. విరాహత్ అలీ యొక్క గొప్ప ఆలోచన విధానం ఒక్కటే అది గ్రామీణ స్థాయి విలేకరుల పునాదుల మీద యూనియన్ ప్రతిష్ట ఉందని భావించడమే! టియుడబ్ల్యూజే ఐజేయు సంఘం ఉన్నంతకాలం చిన్నచితక సంఘాలు ఎన్ని సమావేశాలు పెట్టుకున్న పరమార్థం శూన్యం, కాబట్టి విలేకరులు సమావేశాల కోసం "విందు" భోజనాల కోసం మీరు త్యాగాలు చేయడం మానేయండి విలేకరులు నిజాయితీగా పనిచేస్తు పోతే గుర్తింపు రావడం ఖాయం నాయకులకు విందులు ఏర్పాటు చేస్తే విలేఖరులకు చివరగా మిగిలేది ఆవేదన మాత్రమే.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం



**-డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునీగంటి కమలాకర్...**

**మహబూబాబాద్ జిల్లా,జనవరి06,(మన వార్త)**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పంటపై హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం. సోమవారం డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి ఆదేశాల మేరకు చిన్న గూడూరు మండల కేంద్రంలోని దాశరధి సెంటర్ ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రైతు భరోసా వేసిన సందర్భంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గునీగంటి కమలాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే రాష్ట్ర రైతులకు మేలు జరుగుతుందని ఇచ్చిన ఆరు గ్యారెంటీలో భాగంగా ఈరోజు రైతు భరోసా ఇవ్వడం సంతోషమని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ నేతృతంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు సుధ గాని నగేష్, పట్ల కిరణ్, సీనియర్ నాయకులు బిక్కు, మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, మార్కెట్ కమిటీ మెంబర్ ఆవుల బిక్షపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదాం, యూత్ అధ్యక్షులు దాసరి రాజు ముదిరాజ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు జహంగీర్, చిన్నగూడూరు గ్రామ అధ్యక్షులు భత్యం రమేష్, మహిళా సెల్ అధ్యక్షులు శోభ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జంపాల శ్రీనివాస్, చాట్ల రామచంద్రు, మధ్యల రమేష్, నాయకులు దాచారి శ్రీను, రాములు, సీనియర్ నాయకులు గంగరబోయిన శ్రీను, నిరంజన్, పులి వెంకన్న, ఉపేందర్, మోహన్, వెంకన్న, కొండ యాకన్న, రవి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా ను స్వాధీనం చేసుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు




**-3 కేజీల చైనా మాంజా బండల్స్..**

**గజ్వేల్ జనవరి 06, (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహమ్మద్ గౌస్ తండ్రి షరీఫ్, తన కిరాణా షాప్ లో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా కలిగి ఉన్నాడని మరియు రహస్యంగా అమ్ముతున్నాడని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేసి 3 కేజీల చైనా మాంజా బండల్స్, స్వాధీనం చేసుకుని గజ్వేల్ పోలీసులకు అప్పగించడం జరిగింది.గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను ఎవరైనా కలిగి ఉన్నా ఇతరులకు అమ్మిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో మనుషులతో పాటు ఎగిరే పక్షులకు ప్రమాదకరం రోడ్లపై మోటార్ సైకిల్ తో వెళ్లే వారికి కూడా అది చూడకుండా మెడకు కాళ్లకు తట్టుకొని చనిపోయిన సంఘటనలు కూడా జరిగాయి. మరియు పర్యవరణానికి విపత్తుగా కావడంతో జాతీయ హరిత ట్రిబ్యూనల్ ఆదేశాలను మేరకు చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది.ఏవరైన చైనా మాంజా విక్రయిస్తున్న, కలిగి ఉన్న, సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## సివిల్ సప్లై హమాలీల ఎగమతి దిగుమతుల రేట్లు ఒప్పందాన్ని తక్షణమే అమలు చేయాలి




**-బొచ్చు కళ్యాణ్ సిపిఎం పార్టీ పరకాల పట్టణ కార్యదర్శి..**

**జనవరి06బీ హన్మకొండ జిల్లాబీ వరకాల మండలంబీ(మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)**

సివిల్ సప్లై హమాలీల ఎగుమతి దిగుమతి రేట్ల ఒప్పందం ప్రకారం జీవో విడుదల చేసి పెరిగిన రేట్లు 2024 జనవరి నుంచి సంవత్సర కాలం ఏరియర్స్ చెల్లించాలని సివిల్ సప్లై కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నారు.కాబట్టి ప్రభుత్వం తక్షణమే మీరు డిమాండ్లను పరిష్కరించాలని బొచ్చు కళ్యాణ్ సిపిఎం పార్టీ పరకాల పట్టణ కార్యదర్శి మాట్లాడుతూఈ రోజు పరకాల సివిల్ సప్లై గోదాం వద్ద కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి ఆయన మాట్లాడారు...హమాలీల వేతన పందాన్ని వెంటనే అమలు చేయకపోవడంతో 2025 జనవరి 1నుండి రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై మరియు జిసిసి హమాలీలహొ కార్మికుల ఎగుమతి దిగుమతి రేట్ల ఒప్పందం 2023 డిసెంబర్ తో ముగిసింది 2024, 2025 నూతన రేట్ల ఒప్పందాన్ని కోసం హమాలీ కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో ప్రభుత్వానికి అనేక దఫాలుగా విన్నవించిన నేపథ్యంలో నూతన రేట్లు మరియు ఇతర సమస్యల పరిష్కారానికి 10 నెలల తర్వాత 03-10-2024 న అన్ని కార్మిక సంఘాల సమక్షంలో చర్చలు జరిపి ఎగుమతి దిగుమతి నూతన రేట్లు ప్రస్తుతం ఉన్న 26/- నుండి 29 రూపాలుగా అనగా 3/- రూపాయలు పెంచారు. ఈ పెరిగిన రేట్లు 2024 జనవరి నుండి అమలు చేస్తామనిహొ ఏరియాస్ తో సహొ చెల్లిస్తామని, మహిళా కార్మికులకు గోధుమల సామర్థ్యాన్ని బట్టి ప్రస్తుతం ఇస్తున్నా వేతనం పైనహొ 1000/-అదనంగా పెంచుతామని, బోనస్ 6,500 నుండి 7500కు,యూనిఫామ్ స్టిచ్చింగ్ చార్జి 1300 నుండి 1600 వరకు, దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీట్ బాక్స్ కి 800 నుండి 900 వరకు సివిల్ సప్లై హమాలీల వలె జెసిసి హమాలీలకు పిఎఫ్ సౌకర్యం కల్పిస్తామని ఇతర సమస్యల పరిష్కరిస్తామని కమిషనర్ సంబంధిత అధికారులు అంగీకరించడం జరిగింది. పై హామీలన్నీ వారం రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన సివిల్ సప్లై అధికారులు మూడు నెలలు గడిచిన ఒప్పందం ప్రకారంహొ నేటికీ కనీసం జీవో విడుదల చేయలేదు. గత ఒప్పందాల సందర్భంలో చర్చలు జరిగిన తర్వాత జీవో విడుదల చేసి వెంటనే పెరిగిన రేట్ల ప్రకారం ఏరియర్స్హొ అందించడంహొ జరిగేది. కానీ గత ఒప్పందాలకు భిన్నంగా సంవత్సరం కాలం గడిచిన నేటికి హమాలీల సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం హమాలీలను ఆర్థికపరంగా నష్టపరచడమే తప్పహొ మరొకటి కాదు అని ఆయన అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనియెడల ఈ సమయంలో మరింత ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పరకాల పట్టణ నాయకులు మడికొండ ప్రశాంత్,బొచ్చు ఈశ్వర్,హమాలీ యూనియన్ నాయకులు గడ్డం సురేష్, మచ్చ శంకర్, మచ్చ సందీప్, బొచ్చు కృష్ణ, బొచ్చు బిక్షపతి, జూపాక చంద్రమౌళి, కొమ్ముల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పుణ్యమే కల్వకుర్తి అభివృద్ధి పనులు మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం



**జనవరి 6 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి మున్సిపాలిటీకి కేటీఆర్ గత ప్రభుత్వం లో మంజూరు చేసిన 10 కోట్ల టి.యు. ఎఫ్.ఐ.డి.సి. నిధులలో భాగంగా 14 వ మరియు 22 వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఆయన మాట్లాడుతూ సొమ్ము ఒకడిది అయితే పేరు ఒక వేరొకడిది అన్నట్టు బిఆర్ఎస్ పార్టీ హయాంలో శాంక్షన్ అయిన సిసి రోడ్లను కాంగ్రెస్ ప్రభుత్వం తను చేయిస్తున్నట్టు చెప్తుందని ప్రజలు కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మే పరిస్థితులు లేరని త్వరలో జరగబోయే ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని కల్వకుర్తి నియోజకవర్గం లో జరుగుతున్న పనులు బి.ఆర్.ఎస్. పార్టీ హయాంలో కేటీఆర్ పుణ్యాన నిధులు శాంక్షన్ అయ్యాయని ఆ నిధులతో కల్వకుర్తి పట్టణంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు ఈరోజు అట్టి సిసి రోడ్డు నాణ్యతగా మరియు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోకార్మిక నాయకులు సూర్య ప్రకాశ్,వైస్ చైర్మన్ షాహెద్. కౌన్సిలర్లు బావాండ్ల. మంజుల మధు, బొజి రెడ్డి, కిషోర్ రెడ్డి, తహెర్ అలీ, నూనె శ్రీను, కోఆప్షన్ మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గోవర్ధన్, మాజి మార్కెట్ కమిటీ ఛైర్మన్ విజయ్ గౌడ్, మాజి కౌన్సిలర్ సాదిక్, నాయకులు పసుల రంగా రెడ్డి, ఎడ్మ లక్ష్మారెడ్డి, నగేష్ గౌడ్, శ్రీధర్ యాదవ్, మాసుల క్రిష్ణయ్య, సూరి,భగత్ సింగ్, శేఖర్ రెడ్డి, మల్లేష్, బలగౌడ్, ప్రదీప్, ప్రశాంత్ రెడ్డి, మొక్రమ్, జాగిర్, మరియు కాలని వాసులు,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమత్తులు చేసుకున్న ఆటో డ్రైవర్ లు



**జహీరాబాద్, జనవరి 6 (మన వార్తా)**: నిత్యం తాము తిరిగే రోడ్డు గుంతలు పడడంతో, ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో డ్రైవర్లు ఏకమై రొడ్డును మరమత్తులు చేశారు. జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండల పరిధి పీచర్యాగడి గ్రామం మీదుగా జహీరాబాద్ వెళ్ళుటకు జాతీయ రహదారి ట్రాఫిక్ సమస్య ను తప్పించుకోవడానికి ఆటోలు, ద్విచక్ర వాహనదారులు కొహీర్, మాచిరెడ్డి పల్లి, సజ్జాపూర్, బిలాల్పూర్ తదితర గ్రామాల ప్రయాణికులతో పీచర్యాగడి గ్రామం గుండా వెళుతారు. కానీ ఆ రోడ్డు దారి పొడవునా గుంతలమయం కావడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత శాఖా అధికారులకు, రాజకీయ నాయకులకు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేకుండా పోయింది. ఇట్టి సమస్యపై ఆటో డ్రైవర్లు ఆలోచన చేసి తామే మరమత్తులు చేసుకోవడానికి పూనుకున్నారు. గ్రామాల పెద్దల సహకారంతో తమ వంతుగా కొంత డబ్బును జమ చేసి రోడ్డుకు శ్రమదానంతో మరమత్తులు చేశారు. జేసిబి తో రోడ్డుకు ఇరువైపులా ఉన్న గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించారు. ఇట్టి శ్రమదానం కార్యక్రమానికి ప్రోత్సహించిన జె అనంతరాం, వి చంద్రశేఖర్, మొయిజ్, గ్రామ యువకులు జి దయానంద్, ఫరూఖ్, నోవ, తదితరులను ప్రయాణికులు అభినందించారు.

## రేణుక ఎల్లమ్మ నిత్యాన్న దాన సత్ర క్యాలెండర్ ఆవిష్కరణ




**వేములవాడ, జనవరి 06 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** వేములవాడ పట్టణంలో నెలకొల్పినజి అఖిలభారత శ్రీ రాజరాజేశ్వరి రేణుక ఎల్లమ్మ గౌడ నిత్య అన్నదాన సత్ర-2025 క్యాలెండర్ ను ట్రస్ట్ వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు హీరో తల్వార్ సుమన్ గౌడ్ హైదరాబాద్ కూకట్ పల్లిలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో గౌడ నిత్యాన్నదాన సత్రం నెలకొల్పడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతిరోజు వచ్చే గౌడ భక్తులకు ప్రతిరోజు నిత్య అన్నదానం చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అఖిలభారత శ్రీ రాజరాజేశ్వరి రేణుక ఎల్లమ్మ గౌడ్ నిత్య అన్నదాన సత్రం ట్రస్టు చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ నిత్యాన్న దాన సత్ర క్యాలెండర్ ఆవిష్కరణ హర్షణీయమని అన్నారు.హీరో తల్వార్ సుమన్ గౌడ్ వేములవాడలో ట్రస్ట్ ను ప్రారంభించడం జరిగిందని, ట్రస్ట్ ఆధ్వర్యంలో 289 రోజులుగా నిర్విరామంగా భక్తులకు అన్నదానం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గౌడ కులస్తులకు తక్కువ ధరలకే ట్రస్టు భవనంలో నాన్/ వసతి గదుల సేవలను అందిస్తున్నామని సూచించారు.ముమ్ముందు ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవలు అందిస్తామని తెలిపారు. ట్రస్ట్ కు సహాయ, సహకారాలు అందిస్తున్న ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోర్ల ఏడుకొండలు గౌడ్, జై గౌడ సేన జాతీయ అధ్యక్షుడు వేముల నరసింహారావు గౌడ్, జై గౌడ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు చల్లారి సత్యనారాయణ గౌడ్, జై గౌడ సేన ప్రచార కమిటీ అధ్యక్షులు బొమ్మగంటి రామకృష్ణ గౌడ్, ఎల్ఐసి ఆఫ్ ఇండియా డెవలప్మెంట్ ఆఫీసర్ మూర్ల కామేష్ గౌడ్, గౌడ సేన జాతీయ నాయకులు వేములవాడ గౌడ సత్రం సభ్యులు రామకృష్ణ గౌడ్, మల్లేశం గౌడ్, విక్రాంత్, రాజు గౌడ్, కరుణాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ మున్సిపల్ సాధారణ సమావేశం..




**వేములవాడ జనవరి 06 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించడం జరిగినది. సమావేశంలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి మాట్లాడుతూ ఎజెండాలో పొందుపరిచిన 49 అంశాలను పాలకవర్గ సభ్యులు మరియు కోఆప్షన్ సభ్యులతో చర్చించి అన్ని అంశాలను ఆమోదం చేయనైనది అని మున్సిపల్ చైర్ పర్సన్ తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణములోని వివిధ వార్డులలో చేయవలసిన పలు అభివృద్ధి పనులపై సానిటేషన్ పరంగా చేయవలసిన పనులపై పాలకవర్గ సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో కమిషనర్ అన్వేష్, వైస్ చైర్మన్ బింగి మహేష్, పాలకవర్గ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, నరసింహస్వామి, నర్మద,మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రజక సంఘం ఆధ్వర్యంలో భద్రాద్రి కలెక్టరేట్ ముట్టడి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 6 (మన వార్తా ప్రతినిధి )** ఈరోజు 6-1-2025భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రజక వృత్తిదాల సంఘం జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు అధ్యక్షతన భారీ ర్యాలీ నిర్వహించిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు చిటికెన ముసలయ్య పాల్గొని మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం 6గ్యారటీలో పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు సర్వే వేగవంతం చేసింది గతంలో టి,ఆర్,ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష రూపాయల పథకం ఇస్తామని చెప్పి ఎలిజిబుల్ లిస్టులో మీరు ఉన్నారని చెప్పి రజకులకు మొండి చెయ్యి చూపించడం జరిగింది. అదే మాదిరిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రజకులకు ఈ ఇంద్రమ్మ ఉచిత పథకం మాకు నష్టం జరగొచ్చు అని ఉద్దేశంతో ఈరోజు కలెక్టర్ కార్యాలయం దరఖాస్తులు చేస్తున్నామని మా రజక జనాభా దామాషా ప్రకారం ఇల్లు మంజూరు చేయాలని కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుంది అన్నారు. జిల్లాలో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానన్నారు మా రజక కులస్తుల కూడా వితంతువులు ఉన్నారు వికలాంగులు ఉన్నారు ఇంటి స్థలాలు కలిగిన వారు ఉన్నారు ఇంటి స్థలాలు లేని వారు ఉన్నారు కావున మా జనాభా దామాషా ప్రాతిపదిక మీద మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో గవర్నమెంట్ హాస్పిటల్ పోలీస్ స్టేషన్లో గురుకుల పాఠశాలలో మెడికల్ కాలేజీలలో రజకులకు కేటాయించిన పని రజకులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రజకులు ఆర్థికంగా బలహీనంగా ఉంటానికికారణం గతంలో రజకులకు ఇచ్చిన ఇనాం భూములు అసైన్మెంట్ భూములు అగ్రకుల పెత్తనదారులు కబ్జా చేయడం జరిగిందనిఇటీవల సుప్రీంకోర్టు రజకుల అసైన్మెంట్ ల్యాండ్ గాని ఇనాం భూములు గాని కొన్న చల్లవని తీర్పునిచ్చింది కావున గౌరవ కలెక్టర్ గారు వెంటనే మేము ఇచ్చిన దరఖాస్తులు వీటిని పరిశీలించి మా వారికి రావలసిన భూములు మా వారి కేటాయించి రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల వెంకటేశ్వర్లు యాదగిరి కంచర్ల శ్రీనివాస్ సాలికొల శివకుమారి నాగయ్య పుల్లయ్య రోజా రాణి లక్ష్మణ్ వెంకటేశ్వర్లు స్వరూప తదితరులు పాల్గొన్నారు.


### ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడల అభినందనీయం సిపిఐ రాష్ట్ర

## కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 6 (మన వార్తా ప్రతినిధి)** ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలేరు ప్రభుత్వ పాఠశాల వేదికగా మూడు రోజులపాటు జరుగుతున్న ఆలేరు నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు గారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆరుట్ల కమలాదేవి రామచంద్ర రావు గార్ల కోడలు ఆరుట్ల సుశీల దేవి గారి కుమారులు, ప్రశాంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,కూతురు మమతా దేవి, వారి లెగసిని కంటిన్యూ చేయడం నిజంగా అభినందనీయమని ఆ రోజుల్లో జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలేని ఏ విధంగా విద్యావంతురాలు ని చేశాడో అదేవిధంగా ఆరుట్ల రామచంద్రారెడ్డి గారు ఆరుట్ల కమలాదేవిని విద్యావంతురాలు చేయడం అందరు చదువుకోవాలి అనే ఆశయంతో వారు విద్యాలయాలు స్థాపించి విద్యా నేర్పించడంతోపాటు తెలంగాణ ఉద్యమంలో ఒక వైపు తుపాకీతో భూస్వామ్య వ్యవస్థకు వెట్టిచారి విముక్తి కోసం పోరాటం చేసిన గొప్ప చరిత్ర వారిదని నల్లగొండ ప్రాంత ప్రజల్లో వారి స్థానం సుస్థిలమని వారన్నారు ఈ గడ్డపైనే రావి నారాయణరెడ్డి బందగి, దొడ్డి కొమరయ్య చాకలి ఐలమ్మ లాంటి వీరులను అందించిందని బండి యాదగిరి సుద్దాల హనుమంతు లాంటి కవులకు పుట్టినిల్లు అని ఈ తెలంగాణ పోరాట చరిత్ర మొత్తం ఈ ప్రాంతం చుట్టూ మమేకమై ఉంటుందని వారు తెలిపారు ఈ సందర్భంగా ఈ మూడు రోజులపాటు జరుగుతున్న క్రీడల్లో భాగంగా విద్యార్థులు స్పోర్టివ్ గా క్రీడలను ఆడాలని ఈ క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దౌర్యానికి దోహదపడతాయని అదేవిధంగా విద్యార్థులు చైతన్యం కోసం తెలంగాణ చరిత్ర ను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని మన ప్రాంత గొప్పతనం గురించి మన వీరుల గురించి తెలుసుకొని వారి ఆశయాలకు అనుగుణంగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం మీ తల్లిదండ్రుల ఆశల నెరవేర్చడం కోసం మీరు చదువులు కొనసాగించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోదా శ్రీరాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చక్క వెంకటేష్,కళ్లెం కృష్ణ, మండల పార్టీ కార్యదర్శి కనకయ్య, తెట్టు ఆంజనేయులు,సిపిఐ నాయకులు చౌడబోయిన పరుశరాములు కొండబోయిన రవి,కొల్లు రాజయ్య, ధార వోదయ్య,కాటుకురి రాం గోపాల్ రెడ్డి, పాల్గొన్నారు.

## నేషనల్ ఇన్సూరెన్స్ ప్యానల్ అడ్వకేట్ గా పిట్టల మనోహర్



**వేములవాడ జనవరి 06 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కోర్టు ప్యానల్ అడ్వకేట్ గా వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన న్యాయవాది పిట్టల మనోహర్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ నేషనల్ ఇన్సూరెన్స్ కు సంబంధించిన కేసులను కంపెనీ తరపున కోర్టులో వాదించనున్నట్లు ఆయన తెలిపారు. ప్యానల్ అడ్వకేట్ గా నియమకమైన మనోహర్ ను పలువురు న్యాయవాదులు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## సంగ శివన్న అంతిమయాత్రలో పాల్గొన్న ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య




**-ఘన నివాళులు అర్పించిన హైకోర్టు హోం శాఖ మాజీ ఏజీపీ గౌతం కుమార్...**

**ములుగు జనవరి 6 మనవార్త** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా మల్లంపల్లి మండల నాయకులు సంగ శివన్న అనారోగ్యంతో మృతి చెందగా అతని పార్థివ దేహాన్ని సోమవారం జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, దంపతులతో పాటు సంస్థ సలహాదారులు హైకోర్టు హోం శాఖ మాజీ ఏజీపీ ఎం.గౌతం కుమార్ సందర్శించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆత్మీయున్ని కోల్పోయిన భావోద్వేగ క్షణాల్లో రాష్ట్ర అధ్యక్షులు,కమిటీ నాయకులు కన్నీళ్ల పర్యంతమయ్యారు. సంస్థ బలోపేతం కోసం సంగ శివన్న చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అతని దేహానికి జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంతిమయాత్ర చివరి వరకు ఉండి తమ ఆత్మీయుని దహన సంస్కరాల్లో పాల్గొన్నారు. అతని భార్య ఇద్దరు కూతుళ్లకు అండగా ఉంటామని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గోగులమూడి హరికృష్ణ,గ్రేటర్ వరంగల్ ఇన్చార్జి కోమండ్ల శ్రీనివాస్, ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు,ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగం రమేష్, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి, ప్రచార కార్యదర్శి కూరాకుల బాలకృష్ణ, మిరియాల ప్రవీణ్, కొడారి గణేష్ యాదవ్, మల్లంపల్లి మండల అధ్యక్షులు గట్ల రవి, ములుగు మండల అధ్యక్షులు వీరమల్ల రామస్వామి, వెంకటాపూర్ మండల అధ్యక్షులు ఎనబోతుల రాజు, ప్రధాన కార్యదర్శి లతా ప్రేమ్ సాగర్, గోవిందరావుపేట మండలం అధికార ప్రతినిధి కొండి రమేష్ హాజరై సంగ శివన్నకు జోహార్లు అర్పించారు.

## తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన మల్ల రెడ్డి పేట గ్రామస్తులు..



**గంభీరావుపేట జనవరి 6 ,మన వార్త ప్రతినిధి** మల్లారెడ్డిపేట గ్రామస్తులు తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. మల్లారెడ్డిపేట నీటి విడుదల గురించి ఏడో నంబరు కాలువ, ఆయకట్టు ఉన్న రైతులు మల్లారెడ్డిపేటలో ఉన్న సుమారు 400 నుండి 500 ఎకరాలు కలవు, దీనికి సరిపడా నీళ్లు అందించాలని తాసిల్దార్ని కోరారు. ఇంతవరకు పూర్తిస్థాయిలో నీరు అందించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడైనా నీరు పూర్తిస్థాయిలో ఉన్న పొలాలకు నీరు అందించాలని వినతి పత్రం అందజేశారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వ్యవసాయ కూలీలకు ఓ వరం




**-బీసీ ఉద్యమ నేత,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పర్శ హన్మాండ్లు...**

**గంభీరావుపేట జనవరి 6 ,మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ కమిటీ సంబరాల్లో భాగంగా,జనవరి 26 నుంచి రైతు భరోసా కింద ఎకరానికి సంవత్సరానికి 12000, చొప్పున అదే విధంగా భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12,000, రూపాయల చొప్పున, రైతుల అకౌంట్లో వేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించడం పట్ల గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ స్థూపం వద్ద సోమవారం రోజున మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సంబరాలలో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు, ఈ కార్యక్రమానికి బీసీ ఉద్యమ నేత ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పరుష హనుమాన్లు మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం మాటకు కట్టుబడి రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి లోబడి హామీలు నెరవేరుస్తుందన్నారు.జనవరి 26 నుంచి రైతుల రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలే కాక ఇందిరమ్మ ఇండ్లను అదే విధంగా తెల్ల రేషన్ కార్డులను ఇవ్వాలని, క్యాబినెట్ నిర్ణయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వం ప్రచారాలు, ఆర్భాటాలు ప్రజలను మభ్యపెట్టాడే తప్ప చేసిన పనులు శూన్యం అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం దోపిడీకి పాల్పడితే కాంగ్రెస్ ప్రభుత్వం బరాబర్ ప్రజాపాలన చేస్తున్నదని హనుమాన్లు అన్నారు, గతంలో గత టీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను వంచించిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 60 వేల ఉద్యోగాలను నియమించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్ర రెడ్డి, గంగి స్వామి ,భాస్కర్ రాజు, శంకర్, శేఖర్ ,అంజిరెడ్డి ,అంజా గౌడ్ ,వెంకటి, అజీమ్, ప్రభాకర్ శ్రీనివాస్ ,మోహన్, తదితరులు పాల్గొన్నారు

## హసన్ పర్తి మండల ప్రజలకు పోలీసుల సూచన




**హసన్ పర్తి జనవరి06(మనవార్త ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):**హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల ప్రజలకు హసన్ పర్తి పోలీసులు సూచనలు చేశారు పక్షులకు వాహన దారులకు మరియు రోడ్డుపై వెళుతున్న ప్రజలకు హాని కలిగించే ప్రభుత్వ నిషేధిత చైనా మాంజాను ఎవరైనా పతంగులు ఎగుర వేయుటకు వినియోగించిన లేదా అట్టి చైనా మాంజాను అమ్మిన అమ్మకపు దారులపై చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకొనబడును.అట్టి అమ్మకపు దారులు లేదా వినియోగదారుల సమాచారం ఎవరికైనా తెలిసిన పోలీసు వారికి డయల్ 100 ద్వారా లేదా హసన్పర్తి పోలీస్ స్టేషన్ కి 8712685015 87126 85124 ఫోన్ ద్వారా సమాచారం అందించాలని హసన్ పర్తి సి ఐ వి. చేరాలు తెలిపారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో కళాకారుల ఆట,పాట




**శంకరపట్నం,జనవరి 06(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్ లో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాలలో భాగంగా ఆర్టీసీ కంట్రోలర్స్ మరియు డ్రైవరర్ల సమక్షంలో సాంస్కృతిక సారధి కళాకారులు వేగం వద్దు నెమ్మది ముద్దు అన్నో డ్రైవర్ అన్న అతివేగం కన్నా ప్రాణం మిన్న అన్నో డ్రైవర్ అన్న భార్య పిల్లలు ఆగమయితారు అన్న డ్రైవర్ అన్న అంటూ పాటలు పాడుతూ.. ఆర్టీసీ కార్మికుల జీవన విధానంపై కొత్త కొత్త పాటలతో ఆకట్టుకున్నారు.ప్రతి ఒక్కరు కూడా ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా తలకు హెల్మెట్ ధరించాలని కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని వివరించారు. ప్రతి ఒక్కరు కూడా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని వాహనాలకు తప్పనిసరిగా సరియైన పత్రాలు ఉండాలని వివరించారు.ఈ కార్యక్రమంలో కళాకారులు దుర్గం మురళి, పొద్దుపొడువు శంకర్,ఖైరి తిరుపతి,గొల్లపల్లి శ్రీకాంతాచారి,పుల్ల శ్రవణ్, చిలుమల రాధా,పంతంగి అర్చన,గసికంటి సంధ్య,సోనీ పటేల్, కంసాని ఉదయ ఆర్టీసీ కార్మికులు మరియు ప్రయాణికులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**శంకరపట్నం:-జనవరి06(మనవార్త ప్రతినిధి నేరెళ్ళసంతోష్)**

శంకరపట్నం మండలం ఎరడపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ మల్లేశం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆడెపు అజయ్, గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల వెంకటేశం,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరాటేలో పోత్తూరు విద్యార్థులు ప్రతిభ...



**ఇల్లంతకుంట జనవరి: 06 ( మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు గ్రామంలో శ్రీ వివేకానంద పాఠశాల విద్యార్థులు వరంగల్ జిల్లాలోని పరకాలలో నేషనల్ స్టేడియంలో నిర్వహించిన రాజీవ్ గాంధీ మెమోరియల్ నేషనల్ కరాటే ఛాంపియన్షిప్లో విద్యార్థులకు పాల్గొని బంగారు,వెండి,కాంస్య పథకాలు సాధించడం జరిగినది.అందులో కె.నిక్షిప్త,పి ప్రవళిక,ఎం యశ్వంత్,ఈ జస్వంత్,డి అక్షయ్,ఎం జాషువా,పి అనిల్,బి సాత్విక్,విశాల్,జె సిద్దు,గణేష్,టీ చరణ్ తేజ,ఏం సాత్విక్,జీ రుత్విక్,ఎం హర్షవర్ధన్,సిహెచ్ శ్రీ వర్ధన్,ఈ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ వివేకానంద పాఠశాల యాజమాన్యం ఎం.శ్రీనివాస్ రెడ్డి,జై పాండరీనాథ్,ఎం మధుకర్ రెడ్డి,విద్యార్థులను అభినందించారు.పాఠశాల యజమాన్యం ఎం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కరాటే వలన మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని తమ స్వీయ రక్షణకు ఆత్మ రక్షణకు కరాటే అవసరమన్నారు.

## గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన ప్రతిష్టాన్ క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లాజడ్జి వసంత్ పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 6 ( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**

కొత్తగూడెం : గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ %డ% గాంధీ జ్ఞాన ప్రతిష్టాన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్ ఆవిష్కరించారు. అహింస మార్గంలో భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీ చూపిన బాటలోనే నేటి యువత నడవలని, బాపు ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ శ్రీమతి భానుమతి, కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సాదిక్ పాషా, ఉపాధ్యక్షులు ఉప్పుశెట్టి సునీల్, జిల్లా సహాయ కార్యదర్శి యసా యుగేందర్, ఈసంపల్లి నాగరాజు, సినియర్ న్యాయవాదులు మెండు రాజమల్లు, అంబటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కు సమానంగా వరంగల్ ను అభివృద్ధి చేస్తాం




**-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి...**

**హనుమకొండ జిల్లా జనవరి 06(మనవార్త ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):**సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, యశస్విని రెడ్డి, గండ్ర సత్యనారాయణ, దొంతి మాధవరెడ్డి, కె ఆర్ నాగరాజ్, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్,అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన తర్వాత వరంగల్ పట్టణం వరంగల్ ప్రాముఖ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి హైదరాబాద్ తర్వాత హైదరాబాద్ కి సమానంగా పాత వరంగల్ పట్టణాన్ని అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి ఆలోచనని, దానికి అనుగుణంగా మొదటి సంవత్సరం పూర్తి కాకముందే సీఎం రెండు పర్యాయాలు వరంగల్ పట్టణానికి వచ్చారని మొదటిసారి పర్యటన సందర్భంగా చేయాల్సిన అభివృద్ధి పై స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి అభిప్రాయాలను తీసుకొని ఎయిర్పోర్ట్, వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,హైదరాబాదులో లాగా వరంగల్ లో కూడా కొన్ని ఎలక్ట్రికల్ బస్సులు ఈరోజు లాంచనంగా ప్రారంభించుకున్నామని, సంక్రాంతిలోపు రెండో విడతలో మరికొన్ని ఎలక్ట్రికల్ బస్సులు ఇవ్వబోతున్నట్లు తెలిపారు. దేశంలో టిజి ఆర్టీసీని మోడల్ గా తీర్చిదిద్దే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆ శాఖను మంత్రి పొన్నం ప్రభాకర్ ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. గృహ నిర్మాణశాఖ సంబంధించి 2004 నుండి 2014 వరకు 25 లక్షల ఇల్లు కట్టించిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వాన్నిదని అన్నారు. గత ప్రభుత్వం గత 10 ఏళ్లలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామని కలలు కలలుగానే ఉంచిందన్నారు. ఇళ్ల నిర్మాణం చేసి మొండిగా వదిలేసిందన్నారు.దరఖాస్తు చేసుకున్న ఏ ఒక్క పేదవాడు కూడా అభద్రతకు లోను కావద్దని, రాజకీయాలకతీతంగా నీరుపేదలకు అందిస్తామన్నారు.ఇందిరమ్మ ఇళ్లకు దరకాస్తూ చేసుకొని అర్హులైన వారు సంబంధిత ఎం పి డి ఓ కార్యాలయంలో ఆఫ్ లైన్లో దరకాస్తూ చేసుకోవాలని, అధికారులు యాప్ లో నమోదు చేస్తారని అన్నారు. గత ప్రభుత్వం మొండి గోడలతో వదిలేసిన 1.5 లక్షల ఇళ్ల పూర్తి చేస్తామన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా భూమిలేని పేద వ్యవసాయ కూలీలకు రూ 12 వేలు చెల్లిస్తామని అన్నారు. వరి పండించే రైతులకు భరోసా కల్పించే విషయంలో సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాల లో కేవలం 108 వేల రేషన్ కార్డులు మంజూరు చేసి కొన్ని తొలగించిందని అన్నారు. జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డుల కొరకు దరకాస్తూ లు స్వీకరిస్తామని తెలిపారు.

## రాష్ట్రంలో ఆర్టీసీని అభివృద్ధిలో తెచ్చాం



**-రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్..**

**-హనుమకొండ లో ఎలక్ట్రికల్ బస్సులను ప్రారంభించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ...**

**హనుమకొండ జిల్లా జనవరి 6(మనవార్త ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):**రాష్ట్రంలో ఆర్టీసీ ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ హయగ్రీవా చారి మైదానంలో వరంగల్ రీజియన్ కు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 50 ఎలక్ట్రికల్ బస్సులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తదితరులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కారుణ్య నియామకాలను చేపట్టిందన్నారు. కొత్తగా 3000 మందిని నియామకాల ద్వారా ఆర్టీసీ లో ఉద్యోగాలను ప్రభుత్వం కల్పించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా 1000 బస్సులను కొనుగోలు చేసిందని పేర్కొన్నారు. పర్యావరణ హిత మైన ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసిందన్నారు. తొలి దశలో ఎలక్ట్రిక్ బస్సులను జిల్లా కేంద్రాల నుండి హైదరాబాద్ కు నడిపిస్తుందన్నారు. హనుమకొండ జిల్లాకు 112 ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం కేటాయించిందని, మొదటి విడతలో 50 బస్సులను వరంగల్ రీజియన్కు కేటాయించిందన్నారు. సంక్రాంతి పండుగకు మరో 30 బస్సులను ప్రభుత్వం కేటాయించనుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటివరకు 127 కోట్ల మంది మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ప్రయాణించినట్లు చెప్పారు. దీనివల్ల 4,500 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందన్నారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఆర్టీసీ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. వరంగల్ నగరానికి మంచి రోజులు వచ్చాయని పేర్కొన్నారు. ప్రభుత్వం నగరాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 125 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారని అన్నారు. ఈ పథకం ద్వారా మహిళల్లో సామాజిక అభ్యున్నతి కలిగిందన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రం నుండి 112 ఎలక్ట్రికల్ బస్సులు నడవనున్నాయని పేర్కొన్నారువర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట నుండి ఎలక్ట్రికల్ బస్సులను నడపాలని సూచించారు.ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన అనంతరం బస్సులో హనుమకొండ అశోక కూడలి సమీపంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ కు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావిణ్య, డాక్టర్ సత్య శారద, ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పర్యాటకులను ఆకర్షించేల బ్లాక్ బెర్రీ దివి



**-రామప్ప పర్యటన ప్రాంతం అభివృద్ధి ప్రసాద్,సాస్కీ ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తిచేయాలి పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్...**

**ములుగు జనవరి 6 మనవార్త**

సోమవారం ములుగు జిల్లా పర్యటనలో భాగంగా వెంకటాపూర్ మండలంలోని పాలంపేటలోని ప్రపంచ ప్రాఖ్యతి గాంచిన యునేస్కో వరల్డ్ హెరిటేజ్ సైజ్ రామప్ప దేవాలయంను,రాత్రి తాడ్వాయి మండలములోనీ మొండ్యాల తొగు సమీపం లోనీ బ్లాక్ బెర్రీ దీవిని పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి లతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామప్ప దేవాలయం పరిధిలో జరుగుతున్న ప్రసాద్ 60 కోట్లు ,73 కోట్లు సాస్కీ ప్రాజెక్టుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ అన్నారు.రాత్రి తాడ్వాయి మండలంలోని మొండ్యాల తొగు సమీపంలోని ప్రకృతిని ఆస్వాదిస్తూ పర్యాటకులకు ఆహ్లాదం కలిగించే విధంగా, పర్యాటకులను ఆకర్షించే విధంగా, అన్ని ఏర్పాట్లు ఉన్నాయని చాలా బాగా ఏర్పాట్లు చేశారనీ కలెక్టర్ కు అభినందించారు.

## బీ ఆర్ ఎస్ నాయకులు అరెస్టు..



**జమ్మికుంట, జనవరి 06( మన వార్త ప్రతినిధి):**
బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి లను ఏ సిబి విచారణకు రావాలని నోటీసు జరిచేయగా వారికి మద్దతుగా హైదరాబాద్ కు తరలి వెళ్లిన జమ్మికుంట బీ ఆర్ ఎస్ నాయకులను మాదాపూర్ పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.అరెస్ అయిన వారిలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావుజమ్మికుంట పీ ఏ సీ ఎస్ చైర్మన్ పొనగంటి సంపత్,హుజూరాబాద్ ఎం పీ పి సురేందర్ రెడ్డి ,హుజూరాబాద్ పీ ఏ సి ఎస్ చైర్మన్ కొండల్ రెడ్డి,పొనగంటి శ్రీధర్,పనికారి రమేశ్,రాజు,ప్రవీణ్,పులి కోటి శ్రావణ్, సాగర్ రెడ్డి, నవీన్ ,రమేష్, సుమన్, వెంకటేష్ తదితరులు వున్నారు.

## గండ్రపల్లి సేవ ఫౌండేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ..




**జమ్మికుంట, జనవరి 06( మన వార్త ప్రతినిధి):**
గండ్రపల్లి సేవ ఫౌండేషన్ క్యాలెండర్ ను పోలీస్ స్టేషన్ లో పట్టణ సిఐ వరంరగంటి రవి సోమవారం ఆవిష్కరించారు.ఉన్న ఊరే కన్నతల్లి లాంటిదని భావించి గండ్రపల్లి ఊరు పేరు పెట్టి ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది గండ్రపల్లి సేవ ఫౌండేషన్ విజయవంతంగా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఆరు వసంతంలోకి అడుగుపెడుతున్న గండ్ర పల్లి సేవా ఫౌండేషన్ ఈ ఐదు సంవత్సరాలు ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు తోడుగా నిలిచిన గండ్రపల్లి సేవ ఫౌండేషన్ కమిటీ సభ్యులు నా వెంట ఉండి నడిపించారని ఫౌండేషన్ అధ్యక్షులుగాదె ప్రభాకర్ పటేల్ తెలిపారు.ఈ సంవత్సరం కూడా ఇదే స్ఫూర్తితో పని చేస్తామని ఆకలి అన్నవారికి అన్నం పెట్టడమే గండ్ర పల్లి సేవా ఫౌండేషన్ ఉద్దేశం మని, ఇప్పటికే గండ్ర పల్లి సేవ ఫౌండేషన్ కు పుల్లయ్య అచ్యుతరావు శాశ్వత ఫౌండేషన్ గా ఉండడం జరిగిందని చెప్పారు. దాతలు ముందుకు వచ్చి పేద కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గండ్రపల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షులు గాదె ప్రభాకర్ పటేల్, ప్రధాన కార్యదర్శి ఓర్సు ప్రవీణ్ కుమార్, గాదె కుమార్ పటేల్, దినేష్ పటేల్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## మృతదేహ అవశేషాలు లభ్యం



**కమలాపూర్ జనవరి 06(మనవార్త ప్రతినిధి కళ్యాణ్)**
కమలాపూర్ మండల పరిధిలోని మర్రిపల్లిగూడెం గ్రామ శివారులో అనుమానస్పద స్థితిలో ఉన్న మృతదేహ అవశేషాలు లభ్యమాయ్యాయి గ్రామస్తులు స్థానికులు కమలాపూర్ మండల పోలీస్ స్టేషన్ కి సమాచారం చేరావేయగా సంఘటన స్థలానికి కాజిపేట్ ఏసీపీ తిరుమల్ మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ సంఘటన స్థలాన్ని పరిశీలించి లభ్యమైన అవశేషాల ఆధారంగా అవ్వి ఒక మహిళా మృత అవశేషాలుగా గుర్తించారు గ్రామస్తులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## కారులో ఇద్దరు సజీవ దహనం ప్రేమ జంటగా గుర్తింపు



మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కారులో ఇద్దరు సజీవదహనం కేసు అనూహ్య మలుపు తిరిగింది. తొలుత ఘన్‌పూర్ సర్వీసు రోడ్డులో వెళ్తున్న కారులో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతోనే ఇద్దరు మృతి చెందారని పోలీసులు భావించారు.కానీ, వీరిద్దరూ ప్రేమ జంట అని, ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. సోమవారం సాయంత్రం జరిగిన ఈఘటనలో మృతులను శ్రీరామ్, లిఖితగా గుర్తించారు. కారులోపలే ఉండి పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నట్లు తెలుస్తోంది.ఇరుకుటుంబాల పెద్దలు పెళ్లికి అంగీకరించలేదనే ప్రేమజంట ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు చెబుతున్నారు. ఆత్మహత్య చేసుకునే ముందు వాళ్లు వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పినట్లు సమాచారం. ఘటనాస్థలిలో 3 పేజీల లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శ్రీరామ్ స్వస్థలం యాదాద్రి జిల్లా బీబీనగర్ మండలం జమ్ములపేట కాగా, యువతి మేడ్చల్ జిల్లాకి చెందినవారిగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

# ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు...

**ఇల్లంతకుంట జనవరి: 06 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన గొల్లపల్లి అజయ్ గౌడ్,గొల్లపల్లి అనిల్ గౌడ్,గొల్లపల్లి కనకవ్వలపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసునమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.గ్రామానికి చెందిన దాసరి ప్రశాంత్ కు గొల్లపల్లి అజయ్ కి గత కొంత కాలంగా భూమి విషయంలో గొడవలు జరుగుచున్నాయి.ప్రశాంత్ పై అభియోగదారులు దాడిచేసి కులం పేరుతో దూషించారు.బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన ఎన్ సీ సంతోష్



**గజ్వేల్ జనవరి 06(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
మాజీ మంత్రి హరీష్ రావును సోమవారం హైదారాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసిన బి ఆర్ ఎస్ యువ నాయకుడు సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు,ఐ వి ఎఫ్ జిల్లా యువజన అధ్యక్షుడు సంతోష్ గుప్త, ఈ సందర్భంగా ఎన్ సీ సంతోష్ గుప్త మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి, ఉత్తనూరి సంపత్, బ్రాహ్మణపల్లి బిక్షపతి, వెంకటేష్, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తుంది



**-బిజెపి ఓబీసీ మోర్చా డిమాండ్...**
**జమ్మికుంట, జనవరి 06( మన వార్త ప్రతినిధి):**
కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తున్నందుకు నిరసనగా మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బీ జే పి నాయకులు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో బీసీలను మభ్యపెడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటిస్తానని కామారెడ్డిలో ప్రకటించినచి ఏడాది గడుస్తున్నా బిసి డిక్లరేషన్ అమలు చేయకపోవడం బీసీలను మోసం చేసినట్లేనని,తక్షణమే రిజర్వేషన్లు చేపట్టి స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు అవకాశం కల్పించాలని, నేడు అన్ని మండల కేంద్రాల్లో నిసన కార్యక్రమం చేపట్టి తాసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వాలని బిజెపి ఓబీసీ మోర్చా కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ , బిజెపి ఓబీసీ మోర్చా స్టేట్ కౌన్సిలర్ నెంబర్ కొత్త శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జమ్మికుంట మండల అధ్యక్షుడు దొంతర వేన రమేష్ యాదవ్ , బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి కైలాసకోటి గణేష్ నాయకులు పుల్లూరు ఈశ్వర్, కొండపర్తి ప్రవీణ్, దొంగల రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు కారణమవుతున్న చెట్లను తొలగించాలి..



**జమ్మికుంట, జనవరి 06( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట హుజూరాబాద్ ప్రధాన రహదారిలో ఇరువైపుల రోడ్డుకు మధ్యలో ఉన్న ఎత్తైన డివైడర్ వాటిలో ఏపుగా పెరిగిన చెట్లతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని తొలగించాలని ఆర్యవైశ్య పట్టణ మాజీ అధ్యక్షులు బచ్చు శివకుమార్ ఒక ప్రకటన ద్వారా మున్సిపల్ కమిషనర్ ను కోరారు.ఆదిత్య బార్ ఎదురుగా యూటర్న్ వద్ద ఆదివారం జరిగిన ఘోర ప్రమాదం ఎత్తైన డివైడర్ వాటిలో ఏపుగా పెరిగిన చెట్లతో వచ్చే వాహనం కనిపించక పోవడం ఒక కారణం అని పేర్కొన్నారు.జమ్మికుంట లో డివైడర్లు పెద్దగా ఉండటం. డివైడర్ల మధ్యలో చెట్లు ఏపుగా పెరిగడంతో రోడ్డు దాటే వాళ్ళకు వాహనాలు కనిపించక పోవడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.డివైడర్ మధ్యలో పెట్టిన చెట్లవల్ల మానవుల శ్వాస కోశ వ్యాధులతో పాటు ఇతర వ్యాధులు వస్తాయని డాక్టర్లు చెప్పడం జరిగింది.మానవులకు హానికరమైన,ప్రమాదాలకు కారణమవుతున్న చెట్లను తక్షణమే తొలగించి ప్రమాదాలు పునరావృతం కాకుండా చూడాలని కమిషనర్ ను కోరారు.

## పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ను ఫీజు రియంబర్స్ మెంట్స్ ను వెంటనే విడుదల చేయాలి



**-ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రం...**
**-మంద శ్రీకాంత్ ఎస్ ఎఫ్ ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి...**
**హనుమకొండ, జనవరి 06 (మనవార్త ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రీయింబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. సోమవారం రోజున ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 7200 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయన్నారు. విద్యార్థులు పెండింగ్లో ఉన్న బకాయిలు విడుదల కాకపోవడంతో గత రెండు మూడు సంవత్సరాల నుండి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. విద్యార్థులు సర్టిఫికెట్స్ తీసుకునే క్రమంలో ఫీజులు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని విద్యార్థులను కాలేజీ యాజమన్యాలు ఇబ్బందులు పెడుతున్నారు అన్నారు.అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనలు లేకపోవడంతో విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే రాష్ట్రప్రభుత్వం స్పందించి గురుకులకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి సంవత్సరం నర దగ్గరికి వస్తున్న కూడా ఇప్పటివరకు రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించలన్నారు లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్, జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్, మంద వికాస్, తదితరులు పాల్గొన్నారు.